నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

శంషాబాద్ రూరల్, ఫిబ్రవరి 28 : నేడు శంషాబాద్ పట్టణంలోని వివిధ కాలనీలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్‌శాఖ ఏఈ షేక్ భాషా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శంషాబాద్ పట్టణంలోని శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు తహసీల్దార్ కార్యాలయం ఏరియా,నక్షత్రవిల్లాస్, ఆర్బీనగర్, సీఎస్‌కే కాలనీ,రాఘవేంద్రకాలనీ, శ్రీబాలాజీ టౌన్‌షిప్,రాళ్లగూడ, ప్రకాశ్‌నగర్, యాదవ్‌కాలనీ, జై భవానీకాలనీ,ఫోర్టుగ్రాండ్, కొత్వాల్‌గూడ, మధురానగర్, శ్రీనివాసకాలనీ, ఆదర్శనగర్, రిజిస్ట్రేషన్ కార్యాలయం పరిధిలో విద్యుత్ తీగల కింద ఉన్న చెట్లను తొలగించడంతో పాటు మరమ్మతులు చేస్తామన్నారు.

ఎర్రగడ్డ పరిధిలో..

ఎర్రగడ్డ: ఫీడర్ల పరిధిలో పనుల కారణంగా శనివారం మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కల్యాణ్‌నగర్, రాజీవ్‌నగర్, బీఎస్పీ కాలనీ, సెర్వెల్ కో – ఆపరేటివ్ ఏరియా, జయంతి నగర్, శ్రీరామ్ నగర్, కల్యాణ్ నగర్ పార్క్ ఏరియా, శ్రీరామ్ నగర్ వెనక వైపు ఉన్న ప్రాంతాలకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ చరణ్ సింగ్ పేర్కొన్నారు.

గోమాత ప్రాధాన్యంపై విస్తృతంగా ప్రచారం చేయాలి

హైదర్‌గూడలోని ఎస్ఎస్ఎస్‌లో బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న జస్మత్ పటేల్

హిమాయత్‌నగర్, ఫిబ్రవరి 28: పవిత్రంగా పూజించే గోమాత ప్రాధాన్యతపై విస్తృతంగా ప్రచారం చేసి ప్రజల్లో అవగాహన కల్పించాలని లవ్‌ఫర్ కౌ ఫౌండేషన్ చైర్మన్ జస్మత్ పటేల్ అన్నారు. అందుల్లో భాగంగానే మార్చి 2న సికింద్రాబాద్‌లోని గుజరాతీ స్కూల్‌లో మహి ళా శక్తి మహా కుంభ్,మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం హైదర్‌గూడలోని ఎస్ఎస్ఎస్‌లో ఆ కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని వివిధ రంగాల్లో పనిచేస్తున్న మహిళలకు గోరత్న, మహిళా రత్న, వైద్య రత్న,సమాజరత్న అవార్డులను అందజేయ నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి , ఎంపీ కె. లక్ష్మణ్, ఎమ్మె ల్యే జి.వివేక్, సినీ నటుడు సుమన్, మిస్ ఇండి యా –2024 సుధాజైన్, సంఘ సేవకురాలు కాజల్, శిల్ప తదితరులు హాజరు కానునట్లు ఆయన తెలిపారు.

విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

జాతీయ సైన్స్ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్,మండల విద్యాధికారి శంకర్ రాథోడ్

హిమాయత్‌నగర్/మణికొండ, ఫిబ్రవరి 28: విద్యార్థులు సైన్స్‌పై మక్కువ కలిగి ఉండి నిత్యం నూతన అంశాలను తెలుసుకునేందుకు ప్రయత్నించాలని ప్రొఫెసర్ వెంకటేశ్వరి, బీజేఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్‌కుమార్ సూచించారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం నారాయణగూడలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో వైజ్ఞానిక, వ్యక్తిత్వ, వ్యాసరచన, రసాయన రంగోళి వంటి కార్యక్రమాలు నిర్వహించారు.

• సైన్స్‌ఫెయిర్‌తో పెరగనున్న ఆలోచనలు

మైలార్‌దేవ్‌పల్లి: విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకున్నప్పుడు ఉన్నత శిఖరాలకు చేరుతారని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ. ప్రకాశ్‌గౌడ్ అన్నారు. అత్తాపూర్‌లోని శ్రీ చైతన్య పాఠశాలలో సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. విద్యార్థులు మొత్తం 253 సైన్స్ ప్రాజెక్ట్‌లను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ సైన్స్ ఫెయిర్‌తో తోటి స్నేహితుల ఆలోచనలను కలుపుకొని ప్రాజెక్టు చేయడంతో ఎన్నో లాభాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పుష్ప, ఏటీఎం శివరామ్‌కృష్ణ, రీజనల్ ఇన్‌చార్జ్ శ్రీకాంత్, అనిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

• మణికొండలో..

మానవాళి జీవన గమనాన్ని ఎప్పటికప్పుడు తెలిపేందుకు నిరంతరం పాటుపడిన మహనీయుడు సీవీ రామన్ ఆశయాల కోసం విద్యార్థులు నిరంతరం కృషి చేయాలని మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కే నరేందర్‌రెడ్డి అన్నారు. సైన్స్ పితామహుడు సి.వి.రామన్ జయంతిని పురస్కరించుకుని ప్రధానమంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జాతీయ సైన్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు రకాల పరిశోధనాత్మక ఆవిష్కరణలను పాఠశాలలో ఏర్పాటుచేసి వివరించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి తమ లక్ష్యాలను గుర్తించి కష్టపడి చదువుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కె.రామకృష్ణారెడ్డి, నాయకులు రవికాంత్‌రెడ్డి, రాజేశ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిరంజన్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

• మధురానగర్ శ్రీనిధి స్వీట్ ఏంజల్ హైస్కూల్‌లో..

వెంగళరావునగర్ : మధురానగర్ శ్రీనిధి స్వీట్ ఏంజల్ హైస్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సైన్స్ అండ్ సొసైటీ హెల్త్ థీమ్‌లో విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. డైజెస్టీవ్ సిస్టమ్, సర్వీస్ సిస్టమ్, సర్క్యులేటరీ గురించి చక్కగా ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కొల్లి లక్ష్మణ్, కృష్ణవేణి, ఆర్. ఎస్. ఎం. ఎ ప్రెసిడెంట్ అగస్టీన్, తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థులు రూపొందించిన ప్రదర్శనలను తిలకిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ తదితరులు

• సీవీ.రామన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

మండల విద్యాధికారి శంకర్ రాథోడ్

బండ్లగూడ: రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి ప్రభుత్వ పాఠశాలలో జాతీయ సైన్స్ వేడుకలను ప్రధానోపాధ్యాయులు కిషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి శంకర్ రాథోడ్, పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ఫెయిర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ మాట్లాడుతూ సీవీ రామన్ గొప్ప భౌతికశాస్త్ర వేత అని అన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం సైన్స్ సందర్భంగా నిర్వహించిన క్విజ్, వ్యాసరచన, డ్రాయింగ్, స్పీచ్, పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మండల విద్యాధికారి శంకర్ రాథోడ్, శ్రీధర్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు సుదర్శన్, సరళమ్మ, వసుందర, కరుణాకర్, సురేష్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీదేవి,సునీత, ఎట్టప్ప,సులక్షణ, రత్న ప్రభ మాధవి, పాఠశాల ఉపాధ్యాయులు, జనార్దన్‌చారి, వెంకటయ్య, అంజయ్య,మొగులయ్య సుధాకర్, మహిళా ఉపాధ్యాయులు అనురాధ, రూపాదేవి, మహేశ్వరి, యామిని, ప్రమీద, ఉదయ లక్ష్మి, పద్మ, , కవిత, సంధ్య,ఉదయశ్రీ, రిజ్వాన, పుష్పలత పాల్గొన్నారు.

నారాయణగూడలోని బీజేఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో వెంకటేశ్వరిని సత్కారం చేస్తున్న విజయ్ కుమార్

• పరిశోధనలపై దృష్టి పెట్టేలా ప్రోత్సహించాలి

మైలార్‌దేవ్‌పల్లి: మైలార్‌దేవ్ పల్లి డివిజన్ దుర్గానగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల సైన్స్ టీచర్లు విద్యార్థుల్లో పరిశోధనా శక్తిని పెంపొందించేలా సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. విద్యార్థులు పరిశోధనలపై దృష్టి పెట్టేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వై.సుజాత అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోతి, వెంకటరాములు, పద్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

దుర్గానగర్ మండల పరిషత్ పాఠశాలలో సైన్స్ దినోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

మధురానగర్ లోని శ్రీనిధి స్వీట్ ఏంజల్ పాఠశాలలో ..

నిమ్స్‌లో ఉద్యోగుల పదవీ విరమణ: నిమ్స్ ఆసుపత్రిలో ఉద్యోగం చేస్తున్న పలువురు ఉద్యోగులు శుక్రవారం పదవీ విరమణ చేశారు. ఆసుపత్రి లోని లెర్నింగ్ సెంటర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆసుపత్రి ఎగ్జిక్యూటివ్ రిజిస్టర్ డా. శాంతివీర్ ఆధ్వర్యంలో పదవీ విరమణ పొందిన వారిని సత్కరించారు. పదవీ విరమణ పొందిన వారిలో టి. ఆర్ నాగేంద్రమణి, ఆర్. సుధీర్, వి. సుదర్శన్,లీటా సలోమి ఉన్నారు. – ఖైరతాబాద్

వ్యక్తిత్వ వికాసం పెంపొందించుకోవాలి

నారాయణగూడలోని కేశవ్ మెమోరియల్‌లో అవగాహన కల్పిస్తున్న వేణుగోపాల్, రాజు

హిమాయత్‌నగర్ , ఫిబ్రవరి 28: పోటీ ప్రపంచంలో నైపుణ్యం, వ్యక్తిత్వ వికాసంతో పాటు జీవన నైపుణ్యాలు పెంపొందించుకున్నప్పుడే మంచి భవిష్యత్ ఉంటుందని జేసీఐ జాతీయ ఉపాధ్యక్షుడు సుమిత్ గోయల్, కేఎంఈఎస్ డైరెక్టర్ డాక్టర్ జె. నాగేశ్వరరావు విద్యార్థులకు సూచించారు. శుక్రవారం నారాయణగూడలోని కేశవ్ మెమోరియల్‌లో వ్యక్తిత్వ వికాసం, ఇంట ర్వ్యూ నైపుణ్యతలు, ఉపాధి అవకాశాలు, సైబర్ నేరాలు – జాగ్రత్తలు అనే అంశాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుకునే సమయంలోనే ఉపాధి అవకాశాలు అందుకోవాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో సైబర్ నేరాలు సైతం అదే స్థాయిల్లో పెరుగుతున్నాయన్నారు. సైబర్ నేరగాళ్లు ఓటీపీలు, రుణ యాప్, డిజిటల్ అరెస్ట్, ఆన్‌లైన్ లింక్‌లు పంపించి మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా వీటిపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేఎంఈసీఎస్ ప్రిన్సిపాల్ వి.శాంతి, జేసీఐ జోన్ ఉపాధ్యక్షుడు కె.వేణు గోపాల్, డైరెక్టర్ ఎన్.రాజు, రామకృష్ణ, ప్రతినిధులు చతు ర్వేది, సందీప్, ధీరజ్, వరుణ్,ప్రతీక్, మనోజ్, సాయి స్వాతిక్,చంద్రశేఖర్, సతీష్, నిఖిల్, అరుణ్ పాల్గొన్నారు.

సెల్ ఫోన్ దొంగలు అరెస్ట్

ఎస్.ఆర్.నగర్ పోలీస్‌స్టేషన్‌లో సెల్‌ఫోన్ దొంగలను అరెస్టు చేసిన అనంతరం విలేకరులతో మాట్లాడుతున్న ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి

వెంగళరావునగర్, ఫిబ్రవరి 28: నగరంలోని వేర్వేరు ప్రాంతాల్లో ప్రైవేటు హాస్టళ్ల గదుల్లోకి ప్రవేశించి అందుబాటులో ఉన్న సెల్‌ఫోన్లు చోరీ చేస్తున్న ఇద్దరిని ఎస్.ఆర్. నగర్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.4.5 లక్షలు విలువచేసే 28 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం ఎస్సార్‌నగర్ పోలీసు స్టేషన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి వివరాలను వెల్లడించారు. మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం, పెద్ద చింతకుంట గ్రామానికి చెందిన కట్ట నవీన్, విట్టల రాజు ఇద్దరు స్నేహితులు. జల్సాలకు అలవాటు పడి తేలిగ్గా డబ్బు సంపాదించడం కోసం హాస్టళ్లలో చోరీలు మొదలుపెట్టారు. కట్ట నవీన్ నగరంలోని వివిధ ప్రాంతాల్లో తిరుగుతూ భద్రత అంతగాలేని హాస్టళ్లను గుర్తిస్తాడు. రాత్రివేళల్లో హాస్టళ్లలో ఉంటున్న వారు నిదురిస్తున్న సమయంలో అక్కడ అందుబాటులో ఉన్న సెల్ఫోన్లను దొంగిలించుకుపోతాడు. ఇలా చోరీ చేసిన సెల్ఫోన్లను విట్టల రాజు విక్రయిస్తుంటాడు. ఎస్సార్నగర్, దుండిగల్, మేడ్చల్ పోలీసు స్టేషన్ల పరిధుల్లో వీరు చోరీలకు పాల్పడ్డారు. అంతకుముందు సెల్ఫోన్లు చోరీ అయినట్టు కేసు నమోదు చేసుకున్న ఎస్సార్నగర్ పోలీసులు నిందితుల కోసం గాలిస్తుండగా శుక్రవారం మైత్రీవనం బస్‌స్టాప్‌లో అనుమానాస్పదంగా తిరుగుతూ నిందితులు కనిపించారు. దీంతో వారిని పట్టుకుని 5 కేసులకు సంబంధించి చోరీ చేసిన సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రిమాండ్‌కు తరలించారు. సమావేశంలో డీఐ గోపాల్, ఎస్సైలు సూరజ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులో 25 శాతం రాయితీ

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 28: అనధికారిక పాట్ల క్రమబద్ధీకరణకు 2020 లో రూ.1 వెయ్యి రుసుం చెల్లించిన ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుదారులు మార్చి 31 లోపు నిర్దేశిత ధరను చెల్లించి 25 శాతం ఫీజు రాయితీ పొందవచ్చు.

ఈ మేరకు శుక్రవారం ఎల్ ఆర్ ఎస్ సహాయ కేంద్రాన్ని శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.

ఎస్‌హెచ్‌ఓ, డీఐలకు స్థాన చలనం

వరుస వివాదాల కారణంగా..

ఎర్రగడ్డ, ఫిబ్రవరి 28: వరుస వివాదాల నేపథ్యంలో బోరబండ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఇద్దరు అధికారులను బదిలీ చేస్తూ సీపీ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. బోరబండ ఇన్‌స్పెక్టర్ సుంకరి వీరశేఖర్ చార్మినార్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా బాధ్యతలు తీసుకుంటారు. చార్మినార్ ట్రాఫిక్ సీఐ సురేందర్ బోరబండ ఎస్‌హెచ్‌ఓగా రానున్నారు. అదే విధంగా బోరబండ డీఐ భూపాల్‌గౌడ్ చాదర్‌ఘాట్ పీఎస్ డీఐగా, చాదర్‌ఘాట్ డీఐ సైదులు బోరబండ డీఐగా బాధ్యతలు తీసుకోనున్నారు.

బయటకు వెళ్లివచ్చేసరికి

ఆభరణాలు మాయం

బంజారాహిల్స్,ఫిబ్రవరి 28: పని కోసం బయటకు వెళ్లివచ్చేసరికి ఇంట్లో ఆభరణాలు చోరీకి గురైన ఘటన ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది, వివరాల్లోకి వెళ్తే.. ఫిలింనగర్‌లోని దుర్గాభవానీనగర్ బస్తీలో నివాసం ఉంటున్న సి.పేరంటాలు హౌస్ కీపింగ్‌గా పనిచేస్తుంటుంది. ఆమె భర్త కొండబాబు ఇటీవల పని మీద అన్నవరం వెళ్లగా కొడుకులు దుర్గాప్రసాద్, చక్రితో కలిసి ఆమె నివాసం ఉంటోంది, కాగా ఇటీవల తన చెవి రింగులు, బ్రాస్‌లెట్, బంగారు గొలుసును బీరువాలో పెట్టింది. ఇంటికి తాళం వేసి డ్యూటీకి వెళ్లి వస్తుంటారు. కాగా శుక్రవారం ఉదయం తన అల్మారాలో చూడగా ఆభరణాలు కనిపించలేదు. తాము ఇంట్లో లేని సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ప్రవేశించి చోరీ చేసి ఉండవచ్చని బాధితురాలు ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

వ్యభిచార గృహంపై పోలీసుల దాడి

బంజారాహిల్స్,ఫిబ్రవరి 28: బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కమలాపురి కాలనీలో వ్యభిచార గృహంపై పోలీసులు దాడులు నిర్వహించారు. వివరాల్లోకి వెళ్తే.. ఖమ్మం జిల్లాకు చెందిన కొత్తపల్లి ప్రమీల(45) అనే మహిళ కమలాపురి కాలనీ ఫేజ్ – 3లోని ఓ అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్ అద్దెకు తీసుకుని కొంతకాలంగా వ్యభిచార గృహం నిర్వహిస్తున్నది. సమాచారం అందుకున్న బంజారాహిల్స్ పోలీసులు గురువారం రాత్రి దాడులు నిర్వహించారు. నిర్వాహకురాలు కొత్తపల్లి ప్రమీలతో పాటు ఓ కస్టమర్ వీరాచారిని పోలీసులు అరెస్టు చేసి వ్యభిచారం చేస్తున్న ఆరుగురు సెక్స్ వర్కర్లను రెస్క్యూ హోంకు తరలించారు.

వెస్ట్ శ్రీనివాస్‌నగర్‌లో దారి దోపిడీ

• బ్యాంక్ అధికారిని దోచుకున్న దొంగలు

• నగదు, సెల్‌ఫోన్ బ్యాగ్ లాక్కుని పరార్

• మధురానగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు, కేసు నమోదు

వెంగళరావునగర్, ఫిబ్రవరి 28:బ్యాంక్ అధికారిపై దారి దోపిడీ చేసి నగదు, సెల్‌ఫోన్, డెబిట్ కార్డు, ఇంటి తాళాలున్న బ్యాగును దొంగలు లాక్కుని ఉడాయించారు. మధురానగర్ పోలీసుస్టేషన్ పరిధిలోని వెస్ట్ శ్రీనివాసనగర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం వెస్ట్ శ్రీనివాసనగర్‌లో నివాసం ఉండే సి.హెచ్.వి. కృష్ణారావు (55) కోఠిలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో డిప్యూటీ మేనేజర్‌గా పని చేస్తున్నాడు. ఈయన తన కుటుంబంతో కలిసి ఫిబ్రవరి 22న స్వగ్రామానికి వెళ్లారు. తిరిగి శుక్రవారం తెల్లవారు జామున 4 గంటల సమయంలో ఏపీఎస్ ఆర్టీసీ బస్సు దిగి వెస్ట్ శ్రీనివాస్ నగర్ కమాన్ వద్ద నుంచి ఇంటికి నడుచుకుంటూ వెళ్తుండగా అమరావతి టిఫిన్స్ వద్దకు రాగానే ఇద్దరు దొంగలు యాక్టివాపై వచ్చి కృష్ణారావుపై దాడి చేశాడు.

సెల్ ఫోన్ లాక్కున్నాడు. అనంతరం కిందపడ్డ కృష్ణారావు వద్ద ఉన్న రూ.15 వేలు నగదు, ఎస్.బి.ఐ. డెబిట్ కార్డు, ఇంటి తాళాలు ఉన్న లగేజీ బ్యాగ్‌ను లాక్కుని బైక్ పై ఉడాయించారు. బాధితుడు ఎస్.బి.ఐ. బ్యాంక్ డిప్యూటీ మేనేజర్ కృష్ణారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మధురానగర్ ఇన్‌స్పెక్టర్ జి.శ్రీనివాస్ తెలిపారు.

క్షేత్రస్థాయిలో స్థల పరిశీలన

పెద్దతూప్ర గ్రామ పంచాయతీ కార్యాలయంలో వివాదస్పదంగా మారిన స్థలంపై ప్రజాభిప్రాయ సేకరిస్తున్న డీఎల్‌పీవో సతీష్‌రెడ్డి

శంషాబాద్ రూరల్, ఫిబ్రవరి 28: వివాదస్పదంగా మారిన స్థలాన్ని శుక్రవారం డీఎల్‌పీవో సతీష్‌రెడ్డి, ఎంపీవో ఉషకిరణ్ పరిశీలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..శంషాబాద్ మండలంలోని పెద్దతూప్ర గ్రామంలో వివాదస్పదంగా మారిన గ్రామ కంఠం భూమి కొందరు ఆక్రమించినట్లు ఫిర్యాదులు రావడంతో క్షేత్రస్థాయిలో గ్రామానికి వచ్చి పరిశీలించామన్నారు. 1978లో అప్పటి గ్రామ పంచాయతీ ప్రత్యేక తీర్మానం చేసి శర్మ అనే వ్యక్తికి 400 గజాల స్థలం కేటాయించగా సదరు వ్యక్తి తన అవసరాల నిమిత్తం వర్కాల అంజయ్య అనే వ్యక్తికి అమ్ముకున్నారు. ఆస్థలాన్ని అదే గ్రామానికి చెందిన కృష్ణగౌడ్ అనే వ్యక్తి కొనుగోలు చేసిన ఆ స్థలంలో ప్రహరీ నిర్మాణం చేపట్టగా అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఈ నెల 23న గ్రామకంఠం భూమి కబ్జాకు గురవుతున్నట్లు అధికారుల కు ఫిర్యాదులు చేశారు. స్పందించిన అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలనకు వచ్చిపరిశీలించగా గ్రామ కంఠం భూమి ఎక్కడా కబ్జా కాలేదని ప్రాథమికంగా గుర్తించారు. అధికారులు పరిశీలనకు వచ్చిన సమయంలో ఫిర్యాదు దారులు వారు పరిశీలనకు వచ్చిన సమయంలో రావాలని సమాచారం ఇచ్చినా వారు రాలేదు. క్షేత్రస్థాయిలో పరిశీలించిన విషయంపై ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామన్నారు. పరిశీలించిన వారిలో ఎంపీవో ఉషకిరణ్, పంచాయతీ కార్యదర్శి శశిధర్‌రెడ్డిలతో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

త్వరగా పనులు ప్రారంభించాలి

మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 28: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులు దృష్టిసారించి వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని శాంతినగర్ అయ్యప్ప స్వామి దేవాలయం పరిసర ప్రాంతాల్లో నూతన పైపులైన్, సీసీ రోడ్డు పనులపై పర్యటించారు. జలమండలి, జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి బస్తీలలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వీలైనంత త్వరగా పనులను ప్రారంభించి పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నర్సిరెడ్డి, రమేష్‌రెడ్డి, రాజు, తలారి చిన్న, కొండల్‌ముదిరాజ్, అంజి, మహమ్మద్, పాండుయాదవ్, శంకర్‌రెడ్డి, జలమండలి మేనేజర్ రేణుక, ప్రసాద్, జీహెచ్‌ఎంసీ ఏఈ నర్సింహ్మామూర్తి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాహుల్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

ఊరేగింపుగా వీరభద్ర స్వామి

మణికొండ ఫిబ్రవరి 28 : నార్సింగ్ మున్సిపాలిటీ పరిధిలోని మంచిరేవుల గ్రామం చారిత్రాత్మక దేవాలయమైన వీరభద్ర మచలేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం స్వామివారి ఊరేగింపు కార్యక్రమాలను గ్రామస్తులు పెద్ద ఎత్తున నిర్వహించారు. ఉదయం తెల్లవారుజామున 3.30 నిమిషాలకు మహాశివరాత్రి ఉత్సవాల భాగంగా పల్లకిలో వీరభద్ర భృంగీశ్వర మచిలేశ్వర స్వామి వారి ఊరేగింపు చేపట్టారు. స్వామి వారి కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని పలుచోట్ల అగ్నిగుండాలను ఏర్పాటు చేసి వాటిపై నుంచి ఊరేగింపును తీసుకెళ్లారు.

ఈ కార్యక్రమంలో నార్సింగ్ మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్, రాజేంద్రనగర్ మండల మాజీ ఎంపీపీ లంకల పాపిరెడ్డి, మాజీ సర్పంచ్ ప్రవీణ్ యాదవ్, వార్డు మెంబర్స్, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

గుంతలు పూడ్చివేత: శంషాబాద్ మండలంలోని సుల్తాన్‌పల్లి గ్రామం నుంచి కాచారం గ్రామాల మధ్య లింకు రోడ్డు గుంతలుగా మారడంతో నిత్యం రోడ్డుపై ప్రయాణం చేయడం కోసం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారి ఇబ్బందులను గుర్తించిన మాజీ వార్డు సభ్యుడు,బీఆర్ఎస్ నాయకుడు వీరచారి తన సొంత ఖర్చులతో రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చడం కోసం 40 టిప్పుల మొరం పోయించారు. –శంషాబాద్ రూరల్, ఫిబ్రవరి 28

వ్యాయామంతో క్రమశిక్షణ

హిమాయత్ నగర్ , ఫిబ్రవరి28: విద్యార్థులకు క్రమశిక్షణ పెంపొందించడంలో వ్యాయామ ఉపాధ్యాయుడి(పీ.డీ) పాత్ర ఎంతో కీలకమని కేశవ్ స్మారక విద్యాసమితి సంయుక్త కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. కేశవ్ మెమోరియల్ హైస్కూల్లో ఫిజికల్ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న కె.సత్యనారాయణరెడ్డి పదవీ విరమణ కార్యక్రమం శుక్రవారం స్కూల్ ఆవరణలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 23 ఏండ్ల సర్వీస్‌లో సత్యనారాయణరెడ్డి అంకిత భావంతో పని చేశారని తెలిపారు.

మొబైల్ స్నాచింగ్ కేసులో..

నలుగురు అరెస్ట్

బంజారాహిల్స్,ఫిబ్రవరి 28: రోడ్డుమీద నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తుల వద్ద నుంచి మొబైల్‌ఫోన్లు స్నాచింగ్ చేసిన నలుగురు పాత నేరస్తులను బంజారాహిల్స్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వివరాల్లోకి వెళ్తే.. పశ్చిమ బెంగాల్‌కు చెందిన అనాసురుల్ రహ్మాన్ అనే వ్యక్తి శుక్రవారం బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12లోని సయ్యద్‌నగర్‌లోని ఇంటికి స్నేహితులతో కలిసి బైక్ మీద వెళ్తుండగా నలుగురు వ్యక్తులు వచ్చి సెల్‌ఫోన్ స్నాచింగ్ చేసిన సంగతి తెలిసిందే. బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన బంజారాహిల్స్ పోలీసులు సీసీ ఫుటేజీలతో పాటు స్థానికులు ఇచ్చిన సమాచారంతో నిందితులను గుర్తించారు. నిందితులు సయ్యద్‌నగర్ ఫస్ట్‌లాన్సర్ ప్రాంతానికి చెందిన పాతనేరస్తులు పి.అమీర్(22), షేక్ ఇర్ఫాన్ (27), షేక్ యూసుఫ్(28), ఇమ్రాన్ ఖాన్(20)లను శుక్రవారం అరెస్ట్ చేసిన పోలీసులు రిమాండ్‌కు తరలించారు.

గంజాయి సేవిస్తున్న యువకుడి అరెస్ట్

బంజారాహిల్స్,ఫిబ్రవరి 28: నిర్మానుష్య ప్రాంతంలో గంజాయి సేవిస్తున్న యువకుడిని బంజారాహిల్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. బంజారాహిల్స్ రోడ్ నెం 13లోని అంబేద్కర్ నగర్ బస్తీని అనుకుని ఉన్న ఖాళీ స్థలంలో ఓ యువకుడు గంజాయి సేవిస్తున్నాడన్న సమాచారంతో పోలీసులు అక్కడకు చేరుకుని హరీష్ (20) అనే యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. సిగరెట్‌లో గంజాయి పెట్టుకుని సేవిస్తున్నట్లు అంగీకరించాడు. సినీ పరిశ్రమలో నటుడిగా పనిచేస్తున్నానని, రెండేళ్ల క్రితం తనకు గంజాయి అలవాటు అయిందని నిందితుడు పేర్కొన్నాడు. ఈ మేరకు హరీష్ మీద కేసు నమోదు చేసిన పోలీసులు అతడిని అరెస్ట్ చేశారు.

IN THE COURT OF THE HON'BLE XIV ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD
O.S No. 259 Of 2015

Between:
Smt. Zehra Sultana Razvi & Others ... Petitioners/Plaintiffs
AND
Mrs. Ruhi Shujaath & Others
Defendant No. 28-Anurag Human Services
... Respondents/Defendants

To,
Whereas, the Plaintiffs have instituted **OS No. 259 of 2015** - suit for partition and separate possession of the suit schedule properties (undivided Estate of late Nadir Ali and late Zehra (Zohra) Begum), and the above suit is posted on **11.03.2025** for appearance of the foresaid defendant. Take Notice that, the Hon'ble Court directed **Defendant No.28-Anurag** Human Services rep. by Mr. T.K. Tagore S/o Mr. J.M.Rao aged about 57 years, R/o. Plot No. 202, Second Floor, Ushodaya Enclave Gudimalkapur, Hyderabad-500028. to appear either in person or through his counsel duly instructed, before the Hon'ble XIV Addl. Chief Judge. City Civil Court at Hyderabad on **11.03.2025** at **10.30** am. Failing which the matter will be decided by the Hon'ble court in accordance with the law.

(BY THE ORDER OF THE COURT)
Sd/- M/s. AMBER BASANTH
N. Nagaraja Kumari. Advocates
Ph.No. 89789072348